www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -72 బుధవారం 11 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సుమోటోగా కేసు నమోదు

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు..

జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం

మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్

మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యూ చర్యలు



## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి

ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం

కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్




## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

### అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ

11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల

కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



విజయవాడ, **జూన్10ప్రజావినికిడి:** :మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, **మిగతా 2లో...**

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు



మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ

ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు

మోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన

హైదరాబాద్ :**జూన్10ప్రజావినికిడి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. **మిగతాది 2లో...**

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం

రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్

బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా



హైదరాబాద్,**జూన్10ప్రజావినికిడి:**తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు**మిగతాది 2లో...**

## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా




రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం

డిమాండ్ పెరిగినా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ :**జూన్10ప్రజావినికిడి:** రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు**మిగతాది 2లో...**

## జోర్దార్‌గా బోనాలు

ఇప్పటికేరూ.20కోట్లు కేటాయించిన రాష్ట్రప్రభుత్వం

అధికారులకు మంత్రులు పొన్నం, కొండా సురేఖ దిశానిర్దేశం




## సినిమా షూటింగ్ అనుమతులకు సింగిల్ విండో

: తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

థియేటర్లలో ఆహార పదార్థాల అధిక ధరల నియంత్రణకు చర్యలు

ఎఫ్డీసీకి కేటాయించిన భూముల ప్రస్తుత స్థితిపై నివేదిక కోరిన ఉపసంఘం

చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీతో తదుపరి భేటీ







## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు.

విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చామని స్పష్టం చేశారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బిఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యా పరమైన ఆర్థిక సహాయంలోను రుణాలు అందించి చేయూత ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఏటీఎం కార్డు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జీలు ఉండవని తెలిపారు. సహజ మరణానికి పది లక్షల వరకు ప్రమాద బీమా : సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకుకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు విద్యా రుణం ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవని, అర్బన్ ప్రాపర్టీ, నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు. విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు.

తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎండి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం అని, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పీక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని, గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు.

పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ : తెలంగాణ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రంలోని వనరులను వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75శాతం టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్‌డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎండి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

**: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

**జూన్10ప్రజావినికిడి:**
ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు. బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, “ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య” అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. “వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి” అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.

“యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన ‘లా ఫిగారో’ పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

(మొదటి పేజి తరువాయి)

ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.

తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

(మొదటి పేజి తరువాయి)

ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

### సినిమా షూటింగ్‌లకు ఇకపై

## సింగిల్ విండోలోనే అనుమతులు

### : తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

హైదరాబాద్ :**జూన్10ప్రజావినికిడి:**
తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది.

జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

సినిమా థియేటర్లలో తినుబండారాల ధరలను కచ్చితంగా నియంత్రించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

గతంలో ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన 50 ఎకరాల భూమిలో నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో వివరించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను కోరింది. అలాగే, సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని నిర్ణయించారు. ఈ నెల 14న గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

### మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

### చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

### భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్



హైదరాబాద్ **జూన్10ప్రజావినికిడి:**కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

(మొదటి పేజి తరువాయి)

నీతి నిజాయితీతో ఒక సమర్ధవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా ‘వన్ నేషన్ వన్ ట్యాక్స్‘ లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒః÷ూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

----------------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 11 జూన్ 2025

# పేద ప్రజలకు ఇండ్ల కొరకై ఇచ్చిన భూమి కబ్జా..

## కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలనిశంషాబాద్ తాసిల్దార్ కు వినతిపత్రం..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 10,**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారి నగర్ బస్తీలో పేదలకు ఇచ్చిన పట్టాల భూమిలో కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు శంషాబాద్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శంషాబాద్,కేఎల్ చారీ నగర్ ని కబ్జాదారుల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. చారీ నగర్ లోని అక్రమ ప్రహరీ గోడని తొలగించాలని స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం 1997 లో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల ఇరవై గుంటలు ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల కొరకై 51 పట్టాలు ఇచ్చి ప్రభుత్వం వారికి చూయించినది. అయితే నేడు పక్కన ఉన్న భూపట్టాదారులు కాలనీ భూభాగంలోకి చొచ్చుకొని రావడం దురదృష్టం కావున స్థానిక తాసిల్దార్ రీసర్వే చేసి కేఎల్ చారీ నగర్ ని కాపాడాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నార్రగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు అన్నెపు ప్రభు డిమాండ్ చేశారు లేని యెడల కాలనీ రక్షించడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలిపారు.



## కిస్మత్ పూర్ లో చిన్నారులు కర్ర సాము ప్రదర్శన..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 10,**రాజేంద్రనగర్ మండల పరిధిలోని కిస్మత్ పూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ద్వార ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని పురస్కరించుకొని చిన్నారులకు కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించారు. దాదాపు 45 రోజులపాటు కోచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కర్రసాము శిక్షణ తరగతులను నిర్వహించారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతుల్లో మొత్తం 180 మంది చిన్నారులు శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారికి ద్వార ఫౌండేషన్ ఫౌండర్ నిరుడు పవన్ సాయి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా కిస్మత్పూర్ లోని పాఠశాల ఆవరణలో విద్యార్థుల ప్రదర్శించిన కర్రసాము విశేషంగా ఆకట్టుకుంది. చిన్న పిల్లల నుండి పెద్ద వారు సైతం ఈ కర్ర సాము శిక్షణలో పాల్గొని ప్రదర్శించారు.

# బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని గుర్తించడం హర్షణీయం..

### తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 10** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా వైస్ డాక్టర్ నీలిమను ప్రధాన కార్యదర్శులుగా దుద్దిల శ్రీనివాస్, చకిలం రాజేశ్వరరావు, కస్స శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్ శర్మలను బ్రాహ్మణుల ప్రతిభను గుర్తించిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే కి రాహుల్ గాంధీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బ్రాహ్మణ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవ సమితిరాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,చెన్నూరి లక్ష్మీనరసింహారావు, దేవులపల్లి రంగారావు, గుడా రాజేశ్వరరావు, గూడా జయరాం,ఊరే ప్రసాద్,జోగరాజు శశాంక్ మోహన్, మల్యాల వెంకటేశ్వరరావు, గుడా శ్రీధర్ రావు,గూడా నరసింహారావు తదితరులు నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నీలిమ సెక్రటరీలుగా ఎన్నికైన వారందరికీ ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు..





**ప్రజావినికిడి,(ఉప్పల్):**జర్నలిజంలో వాస్తవాలను రాసే దమ్ము ధైర్యం ఉన్న ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శ్రీనివాసు ను శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ, శ్రీనివాస్ ఎంతో నిబద్ధత కల సీనియర్ జర్నలిస్ట్ అని స్థానిక ప్రజలకు సేవ చేయడంలో నాయకుల కంటే ముందుంటారన్నారు. ప్రజల సమస్యలను, అవినీతి,అక్రమాలను ఎప్పటికప్పుడు తన పత్రిక ద్వారా అందించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని పేర్కొన్నారు. అవినీతిపరుల కబ్జా నుండి ప్రభుత్వ భూములను చాలావరకు శ్రీనివాస్ కాపాడారని ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఇప్పుడు జర్నలిజంలోకి వస్తున్న రిపోర్టర్లు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరి ని కలిసిన శెట్టిబలిజ సంఘం సభ్యులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం సభ్యులు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన ఏసుబాబు,గుబ్బల మనేశ్వరరావు, దొమ్మేటి శీను బాబు, విత్తనాల రామకృష్ణ, కుడుపూడి భాస్కర్, శీను,రామకృష్ణ , భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ డబుల్ హత్య కేసులో నిందితుల అరెస్టు...



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 10,**
సైబరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన దారుణమైన డబుల్ హత్య కేసులో నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నెం. 628/2025 యు/ఎస్ 103(1), 332, 302(1) బిఎన్ఎస్ నిందితుల వివరాలు మహమ్మద్ షకీల్ సల్మాన్, 33 సంవత్సరాలు డ్రైవర్,
ఫలక్‌నుమా, హైదరాబాద్ సుల్తాన్‌పూర్ గ్రామం, ఘన్‌పూర్ మండలం, మెదక్ జిల్లా. ఏ 2 మహ్మద్ ముజీబుద్దీన్, 25 సంవత్సరాలు, ప్రాంతం: డ్రైవర్,రషీద్ కాలనీ,మెదక్ టౌన్ ఒక కత్తి,రెండు సెల్ ఫోన్లు,ఒక స్కూటీ, బురఖా,బూట్లు బ్లాక్ బ్యాగ్,మరణించిన వ్యక్తి,డిసెంబర్ షేక్ అబ్దుల్లా అబ్దుల్ హమీద్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అలాగే డిసెంబర్,ఉమ్మతూర్ రఫాయి రిజ్వానా, రిటైర్డ్ లెక్చరర్, హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లో నివసించారు, ఆమె ఉప్పర్‌పల్లిలోని జన చైతన్య కాలనీ ఫేజ్–II లో అర్బిజ్ రెసిడెన్సీని కలిగి ఉన్నారు. ఇటీవల, 40 రోజుల క్రితం,ఈ జంట చెప్పిన అర్బిజ్ రెసిడెన్సీలోని ఫ్లాట్ నంబర్ 502కి మారారు. ఏ 2 అనే వ్యక్తి మృతుని కారు డ్రైవర్‌గా దాదాపు 2 సంవత్సరాలు పనిచేశాడు. మృతుడు తన పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసేవాడు అలాగే 8 నెలల క్రితం,అతను ఏ 2 ని ఉద్యోగం నుండి తొలగించాడు. ఆ వ్యక్తి నిరుద్యోగిగా మారడమే కాకుండా అవమానంగా భావించి మరణించిన వారిని చంపాలని నిర్ణయించుకున్నాడు. మెదక్‌లోని సాధారణ స్నేహితుల ద్వారా ఏ 2,ఏ 1 కి తెలుసు. ఏ 2 ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని హైదరాబాద్‌కు వెళ్లాడు. ఏ1తన వ్యక్తిగత ఉపయోగం కోసం ఏ 2 నుండి 37,000/–రుణాన్ని అప్పుగా తీసుకుని తిరిగి రాలేదు. ఏ 1 తరువాత ఏ 2 ని కలిసి, ఒక ప్రణాళిక గురించి చర్చించాడు, మరణించిన వ్యక్తి నుండి తనకు రావాల్సిన డబ్బును వసూలు చేయాలని మరియు గుర్తింపును నివారించడానికి సహాయం అవసరమని పేర్కొన్నాడు. 04.06.2025న,ఏ 2, ఏ 1,హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లోని మృతుడి నివాసాన్ని సందర్శించారు, కానీ వారు జన చైతన్య కాలనీ ఫేజ్-%II%లో నివసిస్తున్నారని తెలుసుకున్నారు. ఆ రాత్రి, వారు అర్బిజ్ రెసిడెన్సీకి వెళ్లి అక్కడ లభ్యతను ధృవీకరించారు. 05.06.2025న,అల్ (బురా? ధరించి) మరియు %A%2 (ముసుగు ధరించి) దాదాపు 1700 గంటలకు అపార్ట్‌మెంట్‌కు తిరిగి వచ్చి వాచ్‌మెన్ రాజేష్ థాపాను సంప్రదించి, మాజీ వాచ్‌మెన్ అయిన “అలీ” తమను కలవడానికి వచ్చాడని మృతుడికి తెలియజేయమని అడిగారు. ఆ సాకుతో అనుమతి పొందిన తర్వాత,అల్ మరియు %A%2 ఫ్లాట్‌కు వెళ్లారు. 502 నంబర్ తో లోపలికి ప్రవేశించి, అల్ లోపలి నుండి తలుపు లాక్ చేసి,తన బ్యాక్‌ప్యాక్ నుండి కత్తిని తీసుకుని,డి 1 పై దారుణంగా దాడి చేశాడు,దీని వలన తీవ్ర రక్తస్రావం జరిగింది. డి1,డి 2 ని పిలిచాడు,ఆమె జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించింది,కానీ దాడిని చూసిన అల్ ఆమెను కూడా పొడిచాడు. ఏ 2 అక్కడి నుండి పారిపోయాడు. డి 1 మరియు డి 2 ఇద్దరికీ బహుళ కత్తిపోట్లు తగిలి అక్కడికక్కడే మరణించాడు. పారిపోయే ముందు, అల్ డి1జేబులో నుండి రూ.600/– దొంగిలించాడు. పోలీస్ కమిషనర్ ఈ కేసును రోజువారీగా పర్యవేక్షించారు. మరియు రాజేంద్రనగర్ డివిజన్ లా,ఆర్డర్ బృందంతో పాటు సి సి ఎస్ మరియు ఎస్ ఓ టి బృందాలను నియమించారు,సి సి ఎస్,ఎస్ ఓ టి రాజేంద్రనగర్ బృందం మరియు రాజేంద్రనగర్ డివిజన్ లా %ఆ% ఆర్డర్ బృందం యొక్క ప్రశంసనీయ ప్రయత్నాల ద్వారా కేసు విజయవంతంగా పరిష్కరించబడింది. వారి అద్భుతమైన పనికి సి పి సైబరాబాద్ బృందాలను ప్రశంసించారు. రాజేంద్రనగర్ పోలీసులు పౌరులను అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. ఏదైనా సహాయం కోసం లేదా ఆందోళనలను నివేదించడానికి, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి లేదా అత్యవసర పరిస్థితులకు 100కు డయల్ చేయాలని కోరారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులారా.

**భారత రాజ్యంగాన్నీ తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్ పార్టీ.**

**రాజ్యాంగ పీఠికను చేతిలో పట్టే అర్హత మీకు ఉందా.**

**పేదలకు ఓటు హక్కే వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు..**

**మాకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ఆదాధ్య దైవం**

**అంబేద్కర్ ను ప్రత్యేక ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా?**

**నరేంద్రమోదీ చలవతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది**

**గతంలో కాంగ్రెస్ పార్టీ కదా అధికారంలో ఉంది”**

**మరి 33 ఏళ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం మీకు కనబడలేదా?**

**ఎంకనోళ్ల వెంకటేష్” బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**ఈ రోజు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ పైన చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ బీజేపీ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్, లక్ష్మీ కాంత్ రెడ్డి, పిట్టల సురేష్7బోయ కుర్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
అలహాబాద్ కోర్ట్ ఇందిరాగాంధీ పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేసినందుకు, అధికారం మీ చేతిలో ఉందని అప్పట్లో ఎమర్జెన్సీ విధించి అందరినీ జైల్లో వేసిన కాంగ్రెస్ పార్టీ, భారత రాజ్యంగాన్ని ఏవిదంగా గౌరవించింధో చెప్పాలి. రాహుల్ గాంధీ రాజ్యాంగ పీఠికను చేతిలో పట్టుకొని తిరుగుతాడు కదా, అంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది అప్పటి ప్రధాని నెహ్రూ ఏ పార్టీకి చెందిన వారని ప్రశ్నిస్తున్నాను. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓటు హక్కు వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు కాదనను, రాజ్యాంగ ముసాదా కమిటీలో అంబేద్కర్ కు చోటు కూడా ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ పెద్దలు కారా అని ప్రశ్నించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించి ఈ రోజు ఓటు కోసమైనా సరే అన్ని పార్టీల నాయకులు మా ఇంటి ముందుకు వస్తున్నారంటే అది అంబేద్కర్ చలువ కాదా...గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ లను ఓటు బ్యాంకు గా చూసింది తప్ప,వారి జీవితాల్లో మార్పు ఎందుకు తీసుకురాలేదో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 33 ఏండ్లగా మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీకు కనిపించలేదా, ఎస్సీలను అక్కున చేర్చుకొని భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ హైదరాబాద్ వచ్చి మాట ఇచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి మాట నిలబెట్టుకున్న మోదీ అప్పటి వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ చలువతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది అని అందరికీ తెలుసని తెలిపారు. మంగళవారం రోజు ఏదో ఎస్సీలకు మాదిగలకు మంత్రులను చేసినం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులారా
నరేంద్రమోదీ ప్రధాని కాగానే మొదటి రాష్ట్రపతిని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతి చేసిన ఘనత నరేంద్రమోదీదే.
నరేంద్రమోదీ క్యాబినెట్లో 36 మంది ఎస్సీ లు కేంద్రమంత్రులుగా పనిచేశారు. బీజేపీ పార్టీలో అధ్యధిక ఎంపీ స్థానాల్లో ఎస్సీలు ఉన్నారు గుర్తుంచుకోండి. మీ వీపు మీకు కనబడదు, ప్రజలకు కనిపిస్తాది కావున ప్రగల్భాలు మాని ఇచ్చిన హామీలపైన సోయి పెట్టండి అని హితవు పలికారు.

# శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ అవసరం :రాజ్ కుమార్ రెడ్డి..

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.. -కరాటే,కిక్ బాక్సింగ్ విద్యార్థులకు బెల్టులు,మెడల్స్, షీల్డుల అందజేత..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్10**
శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. యొద్ద గోజురియు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా మాస్టర్ తీగల శ్రీనివాస్, కిక్ బాక్సింగ్ కోచ్ అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఉదయం హైదరాబాద్ ఎల్బీనగర్ లో బెల్టుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేశారు. బెల్టుల ప్రదానోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేయడంతో పాటు మెడల్స్, షీల్డ్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పిల్లలు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాస్టర్లు మంచి తర్ఫీదును ఇస్తున్నారని మాసర్ శ్రీనివాస్, కోచ్ అరుణ్ సింగ్ లను అభినందించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని మాస్టర్లు శాలువలతో సత్కరించి,షీల్డ్ ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో కోచ్ కార్తీక్,కిక్ బాక్సింగ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవేందర్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుకు స్పందన...

**ఎస్సార్ నాయక్ నగర్ లో నెలకొన్న సమస్యలను పర్యవేక్షించిన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్.. నరసింహా..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** జీడిమెట్ల ఎస్సార్ నాయక్ నగర్ లో పలు సమస్యలపై కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఉదయం డిప్యూటీ కమిషనర్ నరసింహన్ మరియు వారి సిబ్బంది కాలనీకి విచ్చేసి సమస్యల పట్ల స్పందించి వారి సిబ్బందిపై సీరియస్ అయి పనితీరు మార్చుకోవాలని వారిని హెచ్చరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ నరసింహన్ వారి సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ,ఆలూరి వెంకట శేషాచారి,పి వీ భాస్కర్ రెడ్డి ,హరిబాబు యాదవ్,పూర్ణ చందర్ గుప్త,శ్యామ్,కూరపాటి ప్రభాకర్ పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్న జగద్గిరిగుట్ట సీఐ నరసింహా.. కార్పొరేటర్ రావులశేషగిరి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి శ్రీరామ్ నగర్ ఏ వాస్తవ్యులు మల్లేష్ మరియు వివేకానంద నగర్ వాస్తవ్యులు నాగమణి ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న జగద్గిరిగుట్ట సీఐ నరసింహా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ కార్యక్రమంలో చందు గౌడ్ పత్తి శ్రీను మురళీకృష్ణ భరత్ కుమార్,తిరుపతి యాదవ్ లక్ష్మణ్ గౌడ్, దూలప్ప మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు..

**-మాజీ మేయర్**



**ప్రజావినికిడి,(,కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నిజాంపేట్ 20వ డివిజన్ మాజీ కార్పోరేటర్ బాలాజీ నాయక్ కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి .

# కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ తమిళ్ బస్తీ కు చెందిన కాశీ మని, రాజేందర్,కృష్ణ,శాంతి, సెల్వి, సుగుణ, నాగేంద్ర,రోజా,మేరీ, గోవిందస్వామి, రవి, నాగలక్ష్మి,నాగమణి, మూర్తి,మౌనిక,శ్రీను, మనీ,శాంతమ్మ, బాలు చారి,ఎమ్ శివకుమార్, ఇంద్రమ్మ, సజ్జమ్మ,కాలప్ప , శివకుమార్,శ్రీను, సురేష్, విజయ అలాగే 100 మంది వివిధ పార్టీల నాయకులుడి.శ్యామ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ

**-కూన శ్రీశైలం గౌడ్..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వచ్చిన లెనిన్ నగర్ అలాగే భూదేవిహిల్స్ ప్రజలతో కలిసి హిందూ,ముస్లిం మతాల మధ్య నెలకొన్న స్మశానవాటిక సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.అనంతరం నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన ఆహ్వానలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,లెనిన్నగర్,భూదేవిహిల్స్ ప్రజలు మతాల మధ్య విబేధాలు పెట్టుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు.ఉన్నత అధికారులతో మాట్లాడి,అతి త్వరలో మీ అందరి సమస్యను పరిష్కరిస్తాననిహామీఇచ్చారు.కుల,మతసామరస్యాలకు ప్రతీక మన కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,మహిళ సంఘాలు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను దూశించే వాళ్ళైతే ఇంటింటికీ సిలిండర్లు ఎలా ఇచ్చారు.

**రాజులను పోషించే వాళ్ళు అయితే చాయి వాలా ప్రధాని ఎలా అయ్యాడు..**

**జనాలు కాంగ్రెస్ ను ఎందుకు గెలిపిస్తిమి అని బాధపడుతున్నారు.5 ఏండ్ల కాలంలో జనాలకు ఏం చేస్తారో చెప్పుకోండి..**

**బీజేపీ మీద బురద చల్లితే అది మీ పైననే పడ్తతి.బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్.**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మంగళవారం రోజు షాద్ నగర్ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఒచ్చిన మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలకు బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ బలమైన కౌంటర్ ఇచ్చారు.బీజేపీ పేదలను దూశించే పార్టీ అయితే 70 ఏండ్లు మీరు చెయ్యని పని ప్రతి పేద కుటుంబానికి సిలిండర్లు ఎలా ఇచ్చారని బీజేపీ రాజులను పోషించే పార్టీ అయితే ఒక చాయి అమ్ముకునే నరేంద్ర మోదీ గారు ప్రధాని ఎలా అయ్యేవాడని వారన్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను ఎందుకు గెలిపిస్తిమి అని బాధపడుతున్నారు 5 ఏండ్ల కాలంలో జనాలకు ఏం చేస్తారో అది చెప్పుకోండి.. బీజేపీ మీద బురద చల్లితే అది మీ పైననే పడ్తతి అని వారన్నారు అంబేద్కర్ మీద అంత ప్రేమ ఉంటే భారత రత్న ఎందుకు ఇవ్వలేదు దళిత పట్ల వర్గీకరణ ఎందుకు చెయ్యలేదు భారత రాజ్యాంగం పై ప్రేమ ఉంటే కుటుంబ పాలన లాగా ఎందుకు మారింది 1976 లో ఎమర్జెన్సీ ఎందుకు పెట్టవలసి వొచ్చింది అని వారు హెచ్చరించారూ

# ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన వేడుకలు.

**అగ్గనూర్ బస్వంకు శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి చీఫ్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగనూరు బస్వంకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మీడియం చదువు.

**బడిబాట కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ టి.మనోహర్.**

**బడి బాట కార్యక్రమానికి విశేష స్పందన.**

**ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులు.**

**రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులతో వాహనంతో మైక్ ద్వారా విస్తృత ప్రచారం.**




**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం అనుభవిజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లతో బోధన కొనసాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతుందని విశాలమైన తరగతి గదులలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ ప్రభుత్వము ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం ఉచిత మధ్యాహ్న భోజనం మనోవికాసాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం పుస్తకాలు ఇలా ప్రభుత్వము మౌలిక వసతుల కల్పనతో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందని కాబట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయల అప్పులు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని అన్నారు మంగళవారం నాడు ఫరూఖ్ నగర్ మండలంలోని కంసాన్ పల్లి చించోడు చౌలపల్లి కిషన్ నగర్ హాజీపల్లి పీర్లగూడెం వాచ్యతండ కర్ణంకుంట తండా గిరాయిగుట్ట తండాలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులు వెచ్చించి ప్రత్యేక వాహనంతో బడిబాట కార్యక్రమం ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు బడిబాట కార్యక్రమంలో సుమారు 71 మంది విద్యార్థులు వివిధ గ్రామాల్లో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ రసూల్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కదిలిన రాజ్యాంగ రథం. ప్రతి అడుగు అద్భుతం..!




## జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం సూపర్ సక్సెస్..

## షాద్ నగర్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు అడుగడుగున ఘన స్వాగతం..

## భారీ ర్యాలీతో ఈడెన్ గార్డెన్ కు కదిలిన కాంగ్రెస్ బృందం..

## షాద్ నగర్ లో ఆద్యంతం ఆకట్టుకున్న కార్యక్రమం..

**ప్రజా వినికిడి, (షాద్ నగర్):**
సామాజిక మాధ్యమాలు తెరిస్తే చాలు.. బాపుజీ పై అడ్డగోలు విమర్శలు.. పండిత్ నెహ్రూపై ఆరోపణలు.. చివరికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను వదలని ఫేక్ మీడియాలు.. ఇలాంటి దశలో అలాంటి దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతమైంది. గత కొద్ది రోజులుగా గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తిరుగుతూ బాపు ఆశయాలను గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా ఫేక్ మీడియా ద్వారా బిజెపి చేస్తున్న కుతంత్రాలను ప్రజలకు అర్థం చేసి చెప్తున్నారు. ఈ కార్యక్రమానికి మరింత ఊపు తేవడంలో భాగంగా పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో ఇదే కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ రావలసి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేదు. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు అడుగడుగున స్వాగతం




పలికారు. ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్, కొత్తూరు, నందిగామ ప్రాంతాలలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. షాద్ నగర్ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఆయనను భాజా భజంత్రీలు, బాణ సంచాల మధ్య ర్యాలీగా ఈడెన్ గార్డెన్ కు తీసుకువెళ్లారు. అంతకుముందు పట్టణ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి.

### ప్రయోజనం చేకూరుతుందా.

నిజానికి ప్రస్తుత పరిస్థితుల్లో స్వాతంత్రం తెచ్చిన మహనీయులను కించపరుస్తున్న సామాజిక మాధ్యమాల పోస్టులు ఫేక్ వీడియోలు మన దేశాన్ని మనం చులకన చేసుకునేలా ఉన్నాయి. ఇది బిజెపి పనా, ఇంకెవరైనా చేస్తున్నారన్నది ఇక్కడ ప్రస్తుతం. కానీ విధానాలను విమర్శించకుండా వారి వ్యక్తిగత జీవితాలను విమర్శించడం, అందులో లేనివి జొప్పించడం విమర్శలకు దారితీస్తున్న అంశం. అయితే ఈ దుష్ప్రచారాలను తప్పని జనాలకు చాటి చెప్పే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం చాలావరకు విజయవంతం అయిందని చెప్పాలి. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాలా విషయాలు చెప్పారు. అలాగే కొత్తూరు మండలానికి చెందిన ముస్లిం మహిళ నుస్రత్ బేగం ప్రసంగం ఆకట్టుకుంది. ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ త్యాగాలకు సవాల్ గా మారిన ఇలాంటి వాటిని గట్టిగా చేదించగలిగితేనే పార్టీకి ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన నాయకుల ఉన్నతిని వారి గొప్పతనాన్ని కాపాడుకునే అవకాశం లభిస్తుంది. కాబట్టి ఈ కార్యక్రమాన్ని మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

### బాపూది దేశభక్తి.. బిజెపి ఓ దుష్టశక్తి..

**బిజెపిపై మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ధ్వజం..**

దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన బాపూజీది దేశభక్తి.. అలాంటి బాపూజీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్లను విమర్శించే భారతీయ జనతా పార్టీ దేశానికే ఓ దుష్టశక్తి అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు దేశాన్ని ఏలిన భారతీయ జనతా పార్టీ నిరుపేద కోసం ఒక ఇంటిని కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. పదేళ్ల ముందు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళని ఇచ్చిందని, తిరిగి రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఇందిరమ్మ ఇల్లు మళ్లీ తెరపైకి వచ్చిందని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పైన, మహనీయుల పైన దుష్ప్రచారాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకుల కుటీల యత్నాలను తిప్పికొట్టే ఈ కార్యక్రమం గ్రామ గ్రామానికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా %తీవ% మార్చిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితిని అధిగమించి సమస్యను నివారించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరు బాధ్యతగా అడుగు ముందుకు వేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

---

# రాజ్యాంగాన్ని కాపాడుకోకుంటే మనకే నష్టం..

## బిజెపిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"..

## షాద్ నగర్ లో విజయవంతమైన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం.





**ప్రజా వినికిడి, (షాద్ నగర్):**
ఒంటి మీద చొక్కా లేకుండా దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు బాపూజీని సామాజిక మాధ్యమాలలో ఇష్టారాజ్యంగా తిడతారు.. వేల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న ఆర్థిక నేరగాళ్లను సలాం కొట్టి వెనక తిప్పుకుంటారు.. ఈ దరిద్రుల మనకు ధర్మ పరిరక్షణ గురించి చెప్పేది.. వీళ్లా హిందూ జాతిని కాపాడేది.. వీళ్ళ చేష్టలు రామనామానికే అరిష్టం.. వీ%ూ%ళ్ల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే మనకే నష్టం.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో బిజెపి పై ధ్వజమెత్తారు. జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీని అవమానిస్తూ మాట్లాడే బిజెపి నాయకులకు, ఆర్ఎస్ఎస్ నాయకులకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం ప్రతి కులం, ప్రతి మతం మనదే అని భావించి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని, అలాంటి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రకు బిజెపి తెరతీసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తూ పదవులే అలంకారంగా బిజెపి బతుకుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల కోసం చేసిన పని ఒక్కటి కూడా లేదని ఆయన అన్నారు. పెట్రోలు ధరలు, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు, జీఎస్టీ లను సామాన్యులపై రుద్ది అంబానీ ఆధాని వంటి వాళ్లను పోషించేందుకు నడుము కట్టిందని ఆరోపించారు. భారతదేశం రాజ్యాంగాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉందని, దీనిని కలిసికట్టుగా కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా భారత్ జోడు యాత్ర ద్వారా ఈ అంశాన్ని రాహుల్ గాంధీ గట్టిగా ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. ఆయన ఉన్నంతవరకు రాజ్యాంగాన్ని మార్చడం బిజెపి తరం కాదని స్పష్టం చేశారు. భారతదేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాంగ పరిరక్షణకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారం రాదని తెలిసిన తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదని, అధికారం కోసం ఎంతటి స్థాయికైనా దిగజారే చరిత్ర మోడీదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలను అర్థం చేసుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నేతలు కార్యకర్తలపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గు చర్య.

## తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి..

## కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్.



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బొగస్ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ శాపంగా మారింది అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యంప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలుఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం కాంగ్రెస్ ప్రభుత్వం.

# జోర్దార్‌గా బోనాలు

**హైదరాబాద్ జూన్10ప్రజావినికిడి:**
28 ఆలయాల్లో ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రావొద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌కు లోటు లేదని, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.20 కోట్లు ఇచ్చామని, బోనాల జాతర ఘనంగా జరపాలని వారు సూచించారు. నిధులు కావాలంటే సిఎం దృష్టికి తీసుకెళ్దామని ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు.బోనాలను విజయ వంతంగా నిర్వహించేలా అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసి ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. ఆషాఢ బోనాల జాతర సందర్భంగా మంత్రులు పలు శాఖల అధికారులతో ఎంసిఆర్‌హెచ్ఆర్‌డిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డిజిపి జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట్రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.
ఇబ్బందులు ఎక్కడా రావొద్దని, గత సంవత్సరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కే ఇబ్బంది వచ్చిందని ఈసారి అలాంటిది సంఘటనలు పునరావృత్తం కావొద్దని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆమె తెలిపారు. జూన్ 26వ తేదీన తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుండగా అనంతరం బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయని మంత్రి పేర్కొన్నారు.ఆషాఢ మాసం మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతుండగా చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని మంత్రి తెలిపారు. గోల్కొండ బోనాలు ముగిసిన తర్వాతి వారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహాంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారని, ఆ తర్వాతి నుంచి లాల్‌దర్వాజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ లోని తన కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందచేశారు.షాద్ నగర్ లోని నందిగామ మండలనికి చెందిన వాస సుదర్శన్, జంగయ్య,పెద్దకుర్వ జంగయ్య,దివిటి అంజయ్య ,ఫరూకనగర్ మండలనికి చెందిన బి రాధిక,డి శివరాములు,యండి గులాం,గోసుల శశిరేఖ,కొందుర్గు చౌదరిగూడ మండలానికి చెందిన రాజు రాపోలే,సి శ్రీకాంత్,పంభాల రవీందర్, కేశంపేట మండలానికి చెందిన గోసిక చెంద్రయ్య,చాకలి పార్వతమ,కుమ్మరి అంత్తయ్య,రాజమౌని అంజమ్మ, నర్వ మండలం కే. జయలక్ష్మి,వెంకట్రాములు గౌడ్,మరికల్ మండలానికి చెందిన పారిజాత,బల్మూర్ మండలానికి చెందిన జి.భాస్కర్,బి. ఆంజనేయులు,ఎ. రాజేశ్వరి,ప్రశాంత్ రెడ్డి,దోమ మండలానికి చెందిన డి అంజిలమ్మ అందరికి సీఎంఆర్ఎప్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొండారెడ్డి పల్లి సర్పంచ్ శేఖర్ పంతులు,తొమిది రేకుల సర్పంచ్ సావిత్రి బాల్ రాజ్ గౌడ్, కౌన్సిలర్ అడ్డు అజాజ్,మోత్కూలగూడ సర్పంచ్ నర్సిములు,ఏదిర ఎంపిటిసి సత్య ప్రమోద్,ఏదిర విలెజ్ ప్రెసిడెంట్ రాము, సుధీర్,దివిటి నర్సిములు,గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ చారీనగర్ ని కబ్జాదారుల నుండి రక్షించాడి .



ప్రజావినికిడి (శంషాబాద్): మున్సిపల్ పరిధిలోని లిప్చారీ నగర్ లోని అక్రమ ప్రహరీ గోడలని తొలగించాలని స్థానిక ఎమ్మెర్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వం 1997 లో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల 20 గుంటలు ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల కొరకై 51 పట్టాలు ఇచ్చి ప్రభుత్వం చూయించినది అయితే నేడు పక్కన ఉన్న భూపట్టాదారు ఒక పక్క సర్వే నెంబర్ 89 పట్టదరు జనార్దన్ రెడ్డి మరో పక్క సర్వే నెంబర్ 106పట్టాదారు మల్లరెడ్డి అను అతను కాలనీ భూభాగంలోకి చొచ్చుకొని రావడం దురదృష్టం కావున స్థానిక యం ర్ వో గారు రెసర్వే చేసి కే ఎల్ చారీ నగర్ ని కాపాడాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ర్ యాదగిరి, మండల కార్యదర్శి నార్రగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు అన్నెపు ప్రభు డిమాండ్ చేశారు లేని యెడల కాలనీ రక్షించడానికి ఎంతటి పోరాటానికన్నా సిద్దామని తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు...

**షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ లక్ష్మీనారాయణ.ఫరూక్ నగర్ ఏరియాలో పోలీసుల నాకాబందీ.?**

**షాద్ నగర్ ఏసిపితో సహా 74 మంది పోలీసు సిబ్బందితో తనిఖీలు...**

**నిషేధిత గుట్కాలు, ఓపెన్ బూజింగ్, బెల్ట్ షాపులు, డ్రైవింగ్ లైసెన్సులు, నంబర్ లేని వాహనాల సంఘటనలపై కేసు నమోదు..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరుక్ నగర్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలపై జల్లెడ పట్టిన పోలీసులు పలు లాడ్జిలలో పోలీసుల ముమ్మర తనిఖీలు.

షాద్ నగర్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం నుండి పొద్దుపోయే వరకు పట్టణంలోని ఫరూక్ నగర్ ఏరియా రైతు కాలనీ మినీ చౌరస్తా వద్ద నాకాబంది నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్ మహంతి, శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదేశాల మేరకు నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాకు తెలిపారు. మొత్తం నాకాబందీలో ఏసీపీతో సహా పట్టణ సిఐ విజయ్




కుమార్ మరో 74 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో నలుగురు సిఐలు 10 మంది ఎస్ఐలు 60 మంది కానిస్టేబుళ్లు అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు, ఎస్ఓటి సిబ్బంది నాకాబంది వివిధ తనిఖీ కార్యక్రమాలలో పాల్గొనారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎస్ లక్ష్మీనారాయణ మీడియాతో తెలిపిన వివరాల ప్రకారం.. మూడు గుట్కా కేసులు, ఒక ఎక్సైజ్ కేస్,బూజింగ్ ( బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం), లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు ఐదు కేసులు,హెల్మెట్ లేకుండా 12 మంది ప్రయాణించిన సంఘటనలో పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా లాడ్జిలలో కూడా ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని వీటిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాతో అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు శాఖతో పాటు ట్రాఫిక్ మరియు ఎస్వోటీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# డ్యూటీ చాటున సాగు లూటీ లంచం..!

**కాపాడండి మహా ప్రభో.. అంటూ అధికారుల పరుగులు..**

**మహాప్రభుతో గోడు వెళ్లబోసుకున్న షాద్ నగర్ సబ్ రిజిస్ట్రార్లు..**

**ఇదేం పద్ధతని తలంటిన మహాప్రభు..?**

**బదిలీ చేయండి సార్.. వెళ్లిపోతా..**

**ఇలాంటి వార్తలు మస్తు చూసినం.. మేము మారం అంటున్న షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది**

**మమ్మల్ని ఎవరు ఎం చేయలేరనీ "ప్రైవేటుల" ధీమా**

**మా సర్వీసులో ఇలాంటి కథనాలు చాలా చూశాం అంటున్న మొండి ఘటాలు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

పురుడు పోస్తే లంచం..
బొడ్డు కోస్తే లంచం..
అమ్మ పాల కన్నా ముందే పరిచయం ఈ లంచం..
బ్రతకడానికి లంచం
ఎదగడానికి లంచం..

అంతరాత్మని తాకట్టు పెట్టేది లంచం.. లంచాలు లేనట్టి మంచి ప్రపంచం.. కావాలన్నా గాని ఇవ్వాలి లంచం.. డ్యూటీ చాటున సాగు లూటీ లంచం.. అభివృద్ధిని నట్టేట ముంచేది లంచం..! లంచం గురించి రచయితలు ఈ సమాజానికి గొప్పగా చెప్పారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేంద్రంలో సబ్ స్టేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమ వాసుల భాగోతంపై వరుస కథనాలు ప్రసారం అవుతుంటే కాపాడండి మహాప్రభువు అంటూ ఇద్దరు అధికారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పరుగులు పెట్టారు. స్థానికంగా ప్రజా ప్రతినిధికి పరిచయం ఉన్న వ్యక్తులను వెంట తీసుకొని ఎలాగైనా గట్టు ఎక్కించాలంటూ ఎమ్మెల్యే ముందు మొర పెట్టుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఒకరైతే బదిలీ చేయండి వెళ్ళిపోతా అంటూ ప్రాధేయ పడుతున్నట్టు సమాచారం. మీరు పద్ధతిగా ఉంటే మీపై ఎవరు ఎందుకు వార్తలు రాస్తారు..? ప్రజలకు సేవలు అందించడంలో చూసి నడుచుకోవాలి ప్రజలతో మంచిగా మసులుకోవాలి అనవసరమైన ఆశలకు పోతే ఒక్కోసారి ఇబ్బందులు ఎదురవుతాయని ముందు మీరు మారండి అంటూ సదరు ప్రజా ప్రతినిధి సున్నితంగా తలంటినట్టు సమాచారం. షాద్ నగర్, ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్



కార్యాలయాల వ్యవహారంపై కథనాలు వెలువడుతుండడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే చర్చ కొనసాగుతుంది. ప్రజలు ఈ అక్రమాలను ధృవీకరిస్తున్నారు ప్రతి ఒక్కరూ బాధితులే. ఈ కార్యాలయం గడపలు తొక్కిన వాళ్ళు అందరూ ఇప్పుడు వాస్తవాలను వివరిస్తున్నారు. లంచాలు తీసుకుంటే అక్కడే నిలదీయండి వారి అంతు తేలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఓ సభలో సెలవిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతగా ఉండాలన్నది ఆయన కృత నిశ్చయం. మరి లంచాలు లేనట్టి మంచి సమాజాన్ని స్థానిక అధికారులు ప్రజలకు కొత్తగా పరిచయం చేస్తారా లేదా అన్నది చూడాలి.. ప్రైవేటుతో కాలం నిలదీస్తున్న అధికారులు కార్యాలయంలో పెత్తనం అంతా వాళ్ళదే.. ఉదయం నుండి సాయంత్రం దాకా జరిగే తతంగంలో వీరిది కీలకపాత్ర. ప్రతి డాక్యుమెంట్ కు వచ్చే ప్రతి పైసా సాయంత్రం డాక్యుమెంట్ రైటర్ల వద్ద దర్జాగా వసూలు చేసి స్వామికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఉంటుంది ఈ మొండిఘటాల వాలకం.. ఇక వాస్తవంలోకి వెళితే

### అంతేకదా..!

షాద్ నగర్, ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ప్రభుత్వం తీసుకోచ్చిన కొత్త స్లాట్ విధానం సరిగా అమలు అవుతుందా? 15 నిముషాల్లో రిజిస్ట్రేషన్ దస్తావేజు వాపసు కొనసాగుతుందా? అంటే లెదు అనే చెప్పాలి ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహించిన స్లాట్ విధానాని మన అధికారులు తుంగలో తొక్కుతున్నారు. వీళ్లకీ ఎ దస్తావేజు ఎలా వసూల్ చేయాలో? వాటిపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వం స్లాట్ విధానం అర్ధం ఏమిటో దాని పరమార్థం ఏమిటో వీళ్ళకే తెలియాలి. వీళ్ళ వల్ల ప్రభుత్వానికి చేడ్డ పేరు వస్తున్నది అని తెల్సిన ఎం చేయలేని పరిస్థిదా లెదా ధీమానా..? ఈసి ఎంత సమయంలో ఇవ్వాలి? ఒక ఈసికీ ప్రభుత్వం నిర్ణయంచిన ధర ఎంత? ఎంత వసూల్ చేస్తున్నారు..? ఒక సిసికీ ధర ఎంత? ఎంత వసూల్ చేస్తున్నారు..? స్టాంప్ లు అమ్మకం లేకుండా బయట స్టాంప్ వెండర్లను ఫ్రాకలింగ్ చేయకుండా బయట లైసన్స్ హోల్డర్లని ప్రోత్సహిస్తూ వచ్చిన కస్టమర్లను దండుకుంటూ ఇలా ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కాకుండా వీళ్ళ స్వంత రేట్లను అమలు చేస్తున్న ఏకైక శాఖ సబ్ రిజిష్టర్ కార్యాలయాలు కాబోలు. ఇంత జరుగుతున్న పై అధికారులు ఎందుకు పట్టించుకోవడం లెదు? ఇప్పటికే అర్ధం అయి ఉంటది ఎంత అవినీతి జరుగుతుందో..?

### మేమింతే

షాద్ నగర్ -ఫరుఖ్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై రోజుకో కథనం వెలువడుతున్న మేమింతే మేము మారం అంటూ మా దందాలు మాకె అంటూ వ్యక్తి గత ప్రయివేటు సిబ్బంది నియమించుకొని మామూళ్లు యధావిధిగా కొనసాగుతున్నారు. కానీ ఇంత చెప్పినా ఇంత వెలుగులోకి వచ్చినా వీరి మామూళ్ళ పర్వం ఆగట్లేదు మరి. వీరికి అభయం ఎవరు ఇస్తున్నారు? లేక మమ్మల్ని ఎవరు ఎం చేయలేరన్న ధీమా? లేదా పై అధికారులను జో కొడుతున్నారా? అనే ప్రశ్నలకి అవును అనే సమాధానం వ్యక్తం అవుతున్నది. ఒక స్టాంప్ ల లైసన్స్ ల లీడర్ కానీ లీడర్ ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ అడుగులకు మడుగులు వత్తె దళారి అప్పుడు గత ప్రభుత్వం నేనే ఇపుడు కూడా నేనే అంటున్నా దళారులు కొందరు మేము చూసుకుంటాము మేము మాట్లాడతాము అంటూ మేకపోతు గాంబిర్యాలను వలుకబోస్తున్నారు. ఎ పార్టీ అధికారంలో ఉంటే కండువా వేసుకోవడం ఏ కండువాకీ ఆ వేషం వేస్తూన్న వారు ఎంత చెబితే అంత అన్నట్టు రాయబారాలకి వెళ్తున్నారు. కోట్లల్లో లక్షల్లో ఉండే ఆస్తుల కొనుగోలు అమ్మకాలు చేసేటపుడు చాలా జాగ్రత్తగా దస్తావేజులు రాయాలి.. అప్పట్లో లైసన్స్ లు ఉన్నపుడు అనుభవ%శీ% కల్గిన వారు ఉండే కానీ ఇపుడు లైసన్స్ లేనందున అఆలు రానివారు కూడా దస్తావేజు లేఖర్లు. ఇలా ఒక ఎత్తు వీళ్ళ కోణంలో ప్రభుత్వం వీళ్ళ లైసన్స్ లు ఒక దశలో పునరుద్దరిస్తే ప్రభుత్వానికి రాబడి మరియు కొనుగోలు దారుడుకి అమ్మకం దారుడుకీ ఒక మంచి వ్యవస్థను కూడా ఏర్పాటు చేసినవారు అవుతారు. ప్రభుత్వం కూడా దస్తావేజుల లేఖర్ల లైసెన్స్ ల కోసం కూడా ఆలోచన చేయాలి అని ప్రజలు అంటున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం అధికార ఎమ్మెల్యే కానీ పై అధికారులు కానీ ఏసీబి వాళ్ళు పట్టించుకొని వీళ్ళపై ఎలాంటి చర్యలు తీసుకొంటారో అని జనాలు ఎదురు చూస్తున్నారు.

# సుమోటోగా కేసు నమోదు

**అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు.. జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం**

అమరావతి**జూన్10ప్రజావినికిడి:**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్ డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు.అమరావతి ప్రాంతంలో ఉద్యమిస్తున్న మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు అనుచితంగా మాట్లాడారంటూ వచ్చిన ఆరోపణలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు ముందుండి కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా కమిషన్ గుర్తుచేసింది.ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి వివిధ మీడియా మాధ్యమాల్లో ప్రసారమైన కథనాలను ఆధారంగా చేసుకుని, ఎన్‌సీడబ్ల్యూ ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలుస్తోంది. జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ తన లేఖలో ఆదేశించారు. కృష్ణంరాజు అమరావతిని 'వేశ్యల రాజధాని' అని వ్యాఖ్యానించడం తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. దీనికి సంబంధించిన కేసులో సాక్షి టీవీ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేయడం తెలిసిందే.

# జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్ :**జూన్10ప్రజావినికిడి:** వచ్చే జులై మొదటివారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్సెల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు- చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం అని బాలకిష్టారెడ్డి తెలిపారు.

----

# రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**



హైదరాబాద్ :**జూన్10ప్రజావినికిడి:** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారని దానం చెప్పారు. జీహెచ్‌ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు. నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్




వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.విండీస్ టీమ్‌లో నికోలస్ పూరన్‌ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్ 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహిరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు.క్రికెట్ వెస్టిండీస్ నికోలస్ పూరన్‌ను 'గేమ్-ఛేందర్' అని ప్రశంసించింది. క్రికెట్‌కు, వెస్టిండీస్ జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృష్టికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్ని నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు.నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.

# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

## 18 మంది సభ్యులతో భారత జట్టు




టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియానివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది. టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.

# టెస్టు దక్కేదెవరికో

## నేటి నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్

### ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా అమీతుమీ

**మధ్యాహ్నం 3.00 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..**



లండన్: చాంపియన్స్ ట్రోఫీ.. ఆ వెంటనే ధనాధన్ ఐపీఎల్‌తో మైమరిచిన క్రికెట్ ప్రేమికుల ముందుకు మరో అద్భుత సమరం రాబోతోంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు తలమానికంగా నిలిచే ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో నేటి నుంచి జరిగే అంతిమ సమరంలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా రెండోసారి ఈ తుది పోరుకు అర్హత సాధించిన కమిన్స్ సేన అత్యంత పటిష్ఠంగా కనిపిస్తోంది. ఈసారీ అదిరే ప్రదర్శనతో మరో డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. అటు ఊహించని రీతిలో తుది పోరుకు అర్హత సాధించిన సఫారీలు తొలి ఐసీసీ టైటిల్‌ను దక్కించుకునేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అలాగే రెండు దేశాలు కూడా తమ తుది జట్లను ఇదివరకే ప్రకటించాయి.అనుభవం అండగా..: ఆసీస్ జట్టులో చాలామంది ఆటగాళ్లకు చివరి ఫైనల్లో ఆడిన అనుభవముంది. అందుకే ఒత్తిడిని తట్టుకుని చాంపియన్‌గా ఎలా నిలవాలో వారికి తెలుసు. ఓపెనర్‌గా ఖవాజాకు తోడు తొలిసారి లబుషేన్‌ను ఆడించనున్నారు. అలాగే కామెరూన్ గ్రీన్ వన్‌డౌన్‌లో సత్తా చాటాలనుకుంటున్నాడు. ఇక స్టీవ్ స్మిత్ నిలకడ, హెడ్ దూకుడు జట్టుకు బలం కానున్నాయి. అలాగే బౌలింగ్‌లో పేస్ త్రయం స్టార్క్, కమిన్స్, హాజెల్‌వుడ్‌లతో పాటు స్పిన్నర్ నాథన్ లియోన్‌ను అడ్డుకోవడం ప్రత్యర్థి బ్యాటర్లకు సవాలే. ఈ నలుగురు కలిపి మొత్తం 1508 టెస్టు వికెట్లు తీయడం విశేషం. కమిన్స్ మరో ఆరుగురిని అవుట్ చేస్తే కెరీర్‌లో 300 వికెట్లు పూర్తి చేస్తాడు.

# ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో ధోనికి చోటు




మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేరాడు, ఇది అతని అద్భుతమైన క్రికెట్ కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఈ హోదా అందుకున్న ఏడుగురు క్రికెటర్లలో ఎంఎస్ ధోని కూడా ఉన్నారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం ప్రకటించింది. వీరిలో మాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా), హాషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) వంటి గొప్పవారు ఉన్నారు. ఈ గౌరవం అందుకున్న తర్వాత ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ తరాల క్రికెటర్ల సహకారాన్ని గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నా పేరు రావడం గౌరవంగా ఉంది. అలాంటి ఆల్ టైమ్ గ్రేట్స్‌తోపాటు నా పేరును చూడటం అద్భుతమైన అనుభూతి. " అని ధోని అన్నారు . ఒత్తిడిలో ధోని సహనం, సాటిలేని నైపుణ్యాలతోపాటు, చిన్న ఫార్మాట్లలో అతని మార్గదర్శక నైపుణ్యాలతో, ఎంఎస్ ధోని ఆటలో గొప్ప ఫినిషర్లు, నాయకులు, వికెట్ కీపర్లలో ఒకరిగా పేరు పొందారని చెప్పుకొచ్చింది. అటువంటి పరిస్థితిలో, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చడం ద్వారా అతన్ని గౌరవించింది. "భారతదేశం తరపున ధోని 17,266 అంతర్జాతీయ పరుగులు, 829 వికెట్లు(వికెట్ల వెనకాల), వివిధ ఫార్మాట్లలో 538 మ్యాచ్‌ల గణాంకాలు అతని ప్రతిభను మాత్రమే కాకుండా అసాధారణమైన స్థిరత్వం, ఫిట్‌నెస్‌ను ప్రతిబింబిస్తాయి" అని ఐసిసి ఒక ప్రకటనలో తెలిపింది.భారత క్రికెట్ సంధి దశలో ఉన్నప్పుడు అద్భుతమైన కెప్టెన్ గా రాణించడాని ఐసీసీ కొనియాడింది. ముఖ్యంగా 2004లో అరంగేట్రం చేసిన ధోనీ.. తన రాకను ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత 2007 వన్డే ప్రపంచకప్ లీగ్ దశలో భారత్ ఇంటిముఖం పట్టడంతో తీవ్రమైన నిరాశ స్థితిలో ఉన్నప్పుడు ధోనీ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. తొలిసారిగా నిర్వహించిన ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో టైటిల్ ను భారత్ నెగ్గింది. ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై ఉత్కంఠభరిత విజయం సాధించింది. దీంతో కెప్టెన్ గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ తర్వాత టీమిండియా మరిన్ని శిఖరాలు అధిరోహించడంలో కీలక పాత్ర పోషించాడు. 1983లో వన్డే ప్రపంచకప్ గెలిచాక, మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీమిండియా ఆ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే గెలుచుకుంది. ఆ తర్వాత రెండేళ్లకు 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ధోనీ సారథ్యంలో ఎంతోమంది మెరికల్లాంటి క్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, ఆర్పీ సింగ్, రాబిన్ ఉతప్ప, దినేశ్ కార్తీక్ లాంటి వాళ్లు సత్తా చాటారు. ఇక 2019లో అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు ప్రకటించాక, ప్రస్తుతం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ఇక తనకు హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవం దక్కడంపై ధోనీ ఆనందం వ్యక్తం చేశాడు. తరతరాలుగా మేటి ఆటగాళ్లను ఈ జాబితాలో చోటు దక్కించుకుంటున్నారని, తన పేరు కూడా ఈ లిస్టులో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు.

# పదిహేనేళ్లలో తొలిసారి

## ర్యాంకింగ్స్‌లో టాప్-50 నుంచి బోపన్న అవుట్

న్యూఢిల్లీ: భారత టెన్నిస్ వెటరన్ స్టార్ రోహన్ బోపన్న పదిహేనేళ్లలో తొలిసారిగా ర్యాంకింగ్స్‌లో టాప్-50లో చోటు కోల్పోయాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో నిరాశాజనక ప్రదర్శన కనబర్చిన బోపన్న 20 స్థానాలు చేజార్చుకొని 53వ ర్యాంక్‌లో నిలిచాడు. గతంలో 2015 జూన్‌లో బోపన్న 52వ స్థానంలో నిలిచాడు. 45 ఏళ్ల బోపన్న నిరుడు ఏకంగా డబుల్స్‌లో వరల్డ్ నెంబర్‌వన్‌గా నిలిచి, ఈ ఘనత సాధించిన పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఆరు స్థానాలు ఎగబాకిన యుకీ భాంబ్రీ 35వ ర్యాంక్‌తో భారత్ తరఫున డబుల్స్‌లో నెంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. డబుల్స్‌లో తెలుగు ఆటగాడు రిత్విక్ బొల్లిపల్లి 72, విజయ్‌సుందర్ 100వ ర్యాంక్‌లో ఉన్నారు. ఇక సింగిల్స్‌లో సుమిత్ నగాల్ ఏకంగా 63 స్థానాలు కోల్పోయి 233వ ర్యాంక్‌లో నిలిచాడు.



# యోగా.. ప్రపంచానికి

## భారతదేశం ఇచ్చిన గిఫ్ట్: చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా తన అమూల్యమైన



అభిప్రాయాన్ని పంచుకున్నారు. యోగాను ప్రపంచానికి భారత్ ఇచ్చిన గిఫ్ట్ గా ఆయన పేర్కొన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి జరుపుకోవాలని చిరు పిలుపునిచ్చారు. ఈ మేరకు మెగాస్టార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. కానీ, యోగా ఈ రెండింటినీ పెంచుతుంది. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా డేను అందరం కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం" అని రాసుకొచ్చారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత రెండింటినీ పెంపొందించడంలో యోగా ఒక సమగ్రమైన మార్గమని ఈ సందర్భంగా చిరంజీవి నొక్కి చెప్పారు.ఇక, యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని మోదీ అన్నారు.

# గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం




దశాబ్దకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినిమా అవార్డులను ప్రకటించిన విషయం విదితమే. గద్దర్ అవార్డుల విజేతలను ఇదివరకే ప్రకటించిన ప్రభుత్వం, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది.జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

## సూపర్ హిట్టు వచ్చినా ఆమెను

# పట్టించుకోరేంటి..?



టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది.ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు.సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు.ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.

# త్రిప్తి కోసం టాలీవుడ్ ఎదురుచూపులు..!



బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా సరే యానిమల్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది త్రిప్తి డిమ్రి. ఒక్క సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. బీ టౌన్ హాలిలిట్ బ్యూటీల్లో ఒకరుగా ఆమె సూపర్ ఇమేజ్ తెచ్చుకుంది. యానిమల్ తో కెరీర్ లో జోష్ పెంచుకున్న త్రిప్తి డిమ్రి ఆ నెక్స్ట్ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే బాలీవుడ్ లో 3 సినిమాల దాకా చేసిన త్రిప్తికి టాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాల కోసం కూడా త్రిప్తిని హీరోయిన్ గా అడుగుతున్నారట.ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాకు త్రిప్తిని తీసుకునే అవకాశం ఉందని టాక్. అదే కాకుండా మరో రెండు సినిమాల్లో కూడా త్రిప్తికి ఛాన్స్ ఇస్తున్నట్టు ఫిం నగర్ టాక్. అందులో ఒకటి పాన్ ఇండియా సినిమా అని తెలుస్తుంది. త్రిప్తి డిమ్రి తెలుగు ఎంట్రీ కోసం ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. యానిమల్ సినిమాతో ఆమెకు వచ్చిన హాలిలిట్ ఇమేజ్ ని కొనసాగించాలని చూస్తుంది త్రిప్తి.టాలీవుడ్ నుంచి వచ్చిన ఆఫర్స్ కూడా తన గ్లామర్ షో కోసమే అన్నట్టుగా తెలుస్తుంది. త్రిప్తి స్కిన్ షోకి తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అయ్యారు. యానిమల్ తో ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. అంతేకాదు ఆమె చేస్తున్న బాలీవుడ్ సినిమాలకు కూడా సూపర్ బజ్ వస్తుంది. ఇక అమ్మడి ఫోటో షూట్స్ అయితే నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయి. కీరీర్ పరంగా యానిమల్ తో వచ్చిన ఈ హై ని ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతుంది త్రిప్తి డిమ్రి.తెలుగు ఎంట్రీ ఇస్తే మాత్రం అమ్మడికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. కచ్చితంగా త్రిప్తి టాలీవుడ్ లో టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికి తారక్ నీల్ సినిమాలోనే అమ్మడి పేరు వినిపిస్తుండగా నెక్స్ట్ రాబోతున్న సినిమాల డీటైల్స్ కూడా త్వరలో తెలుస్తాయి. త్రిప్తి ఏం చేసినా సరే ఆమె ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. అమ్మడి ఫోటో షూట్స్ కి బీభత్సమైన ఫ్యాన్స్ ఉండగా సౌత్ సినిమాల్లో అమ్మడి హవా మొదలైతే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో త్రిప్తి పేరు మారుమోగేలా ఉంటుందని అంటున్నారు.

# మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాం

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో 'వార్ 2' చిత్రం రానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరిగాయి. ఇక ఈ టీజర్‌లో ఎన్టీఆర్ లుక్స్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఇక తన కాస్ట్యూమ్స్‌కి, తన పని తనానికి వచ్చిన ప్రశంసలు, అభిమానుల నుంచి వచ్చిన ప్రేమను చూసి 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా ఆశ్చర్యపోయారు. దేశంలోనే అత్యుత్తమ స్టైలిస్ట్‌గా గౌరవించబడే అనైతా ఈ మేరకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "వార్ 2'లో మొదటిసారి ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో పని చేయడం పూర్తిగా సంతోషాన్ని ఇచ్చింది.ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ ఇస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకి వచ్చేస్తుంటుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. ఆపై అతను పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ కోసం చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్రలోని స్వభావాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్స్ డిజైన్( చేశాం. ఓ లక్ష్యంతో, ఉద్దేశ్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాము"అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన చిత్రం 'వార్ 2'. కియారా అద్వానీ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు. ఆగస్టు 14న హిందీ, తమిళం , తెలుగు భాషలలో వార్ 2 భారీ ఎత్తున విడుదల కానుంది.



# మాల్దీవ్స్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్



బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌ను మాల్దీవులు తన గ్లోబల్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ విషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నియామకంపై కత్రినా కైఫ్ ఆనందం వ్యక్తం చేశారు. మాల్దీవులు ఒక అందమైన స్వర్గధామంలాంటిది. ప్రకృతి, ప్రఖ్యాతి, ప్రశాంతత కలబోతగా కనిపించే ఈ దేశాన్నికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇక పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్ మాల్దీవుల రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ ప్రకటన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాల్దీవుల పర్యటనకు నెల రోజుల ముందు రావడం విశేషం.

# తాజాగా మరో వివాదంలో 'కన్నప్ప'.. క్లారిటీ ఇచ్చిన విష్ణు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కన్నప్ప' ఈ సినిమా తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. సినిమాలో బ్రహ్మానందం, సప్తగిరి పోషించిన పాత్రల పేర్లు తమ మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఓ వర్గం ఆందోళన చేపట్టింది. సినిమాలో పేర్లను తొలగించకపోతే.. సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో కూడా ఆందోళన చేపట్టారు.తాజాగా ఈ వివాదంపై హీరో మంచు విష్ణు స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయకుండా సినిమాను తెరకెక్కించామని ఆయన అన్నారు. సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని.. హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ.. ఆ పరమశివుడిని భక్తితో చూపించామని ఆయన పేర్కొన్నారు. సన్నివేశాలు తెరకెక్కించే ముందు ప్రతి రోజు భక్తితో పూజలు చేశామని.. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నామని అన్నారు. సినిమా స్క్రిప్ట్ దశలో ఉన్నప్పుడే వేదాధ్యయనం చేసిన వారితో పాటు, పలువురు ఆధ్యాత్మిక వేత్తల నుంచి సూచనలు తీసుకున్నామని తెలిపారు. భక్తి తత్వాన్ని వ్యాప్తి చేయడమే కన్నప్ప సినిమా వెనుక ఉన్న అసలు ఉద్దేశమని.. అంతేకానీ, వివాదాలు కాదని అన్నారు. సినిమా విడుదల అయ్యే వరకూ ప్రతీ ఒక్కరు ఓపికతో ఉండాలని.. విడుదలకు ముందే ఓ నిర్ణయానికి రాకండి అంటూ విజ్ఞప్తి చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613